నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
22 మే 2024
పేజీలు 8

**నెక్స్‌కార్ 19**

దేశంలో మొట్టమొదటిసారి అభివృద్ధి చేసిన చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టార్ (సీఏఆర్) టీ- సెల్ థెరపీని ఏప్రిల్ 4న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఐఐటీ బాంబే, టాటా మెమోరియల్ సెంటర్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ సీఏఆర్ టీ-సెల్ థెరపీకి 'నెక్స్‌కార్ 19' అని పేరు పెట్టారు. 2017లో ఈ చికిత్సకు అమెరికాలోని ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) ఆమోదించింది. ఈ చికిత్సకు దాదాపు రూ.4 కోట్లు ఖర్చవుతుంది. దీన్ని భారత్‌లో దేశీయంగా అభివృద్ధి చేసి అందుబాటులోకి తేవడంతో ఈ ఖర్చు గణనీయంగా తగ్గనుంది.

# హైదరాబాద్ రాష్ట్ర పాలకుడిగా జేఎన్ చౌదరి కొనసాగిన కాలం?

**1. బహమనీ సుల్తానుల కాలంలో ముల్కీలకు, నాన్‌ముల్కీలకు మధ్య తరచూ ఘర్షణలు జరగడం చివరకు నాన్‌ముల్కీ (స్థానికేతరుడు) అయిన బహమనీ రాజ్య ఏ ప్రధాని 1481లో హత్యకు గురయ్యాడు?**
1) ఖాజీ సులేమాన్ ఖాన్
2) ఖాజీ మహమ్మద్ గవాన్
3) ఖాజీ అబిషి మహమ్మద్
4) ఖాజీ మహమ్మద్ సిద్దిఖీ

**2. స్టేట్‌మెంట్స్**
ఎ. కుతుబ్ షాహీ వంశానికి చెందిన అబుల్ హసన్ తానీషా 1674లో మీర్ జుమ్లా స్థానంలో స్థానికుడైన సూర్యప్రకాశ్‌రావును (మాదన్న) ప్రధానమంత్రిగా నియమించాడు
బి. అబుల్ హసన్ తానీషా స్థానికుడైన అక్కన్నను రెవెన్యూ మంత్రిగా నియమించాడు
సి. ముల్కీ, నాన్‌ముల్కీ గొడవలు తారాస్థాయికి చేరి చివరకు 1674లో ప్రధాని మాదన్న హత్యకు గురికావడం చివరకు కుతుబ్‌షాహీ రాజ్యం పతనం అయ్యింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి, సి సరైనవి 4) ఎ, బి, సి తప్పు

**3. అసఫ్‌జాహీ వంశ స్థాపకుడైన మీర్ కమ్రుద్దీన్ ఖాన్ (నిజాం ఉల్ ముల్క్) పూర్వీకులు ఎక్కడి నుంచి భారతదేశానికి వచ్చారు?**
1) ఇరాన్ 2) ఇరాక్
3) టర్కీ 4) కిర్గిజ్‌స్థాన్

**4. హైదరాబాద్ రాజ్యంలో ఉత్తరాది వాళ్లు ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు పొందడానికి, ముల్కీ, నాన్‌ముల్కీ ఉద్యమానికి కారణమైన ఉర్దూ భాషను ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ ఏ సంవత్సరంలో అధికార భాషగా ప్రకటించాడు?**
1) 1880 2) 1881
3) 1882 4) 1883

**5. నిజాం ప్రభుత్వం 1933లో జారీ చేసిన ఫర్మానా ప్రకారం హైదరాబాద్ సంస్థానంలో ముల్కీగా గుర్తించడానికి అర్హత లేని అంశం?**
1) హైదరాబాద్ సంస్థానంలో జన్మించాలి
2) కనీసం 15 సంవత్సరాలు హైదరాబాద్ సంస్థానంలో స్థిర నివాసులై ఉండాలి
3) హైదరాబాద్ సంస్థానంలోని పురుషుడిని వివాహం చేసుకున్న మహిళలు
4) ఉర్దూ భాష తెలిసి ఉండాలి, ఉర్దూలో రాయగలగాలి

**6. జతపర్చండి.**

| అంశం | సంవత్సరం |
|---|---|
| ఎ. నిజాం కాలేజీ స్థాపన | 1. 1879 |
| బి. హైదరాబాద్ యంగ్ మెన్స్ యూనియన్ | 2. 1916 |
| సి. యంగ్ మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ | 3. 1882 |
| డి. థియోసోఫికల్ సొసైటీ (చాదర్‌ఘాట్) | 4. 1887 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-4, బి-2, సి-1, డి-3
4) ఎ-3, బి-1, సి-2, డి-4

**7. మాంటెగ్-చేమ్స్‌ఫర్డ్ సంస్కరణలకు అనుగుణంగా హైదరాబాద్ సంస్థానంలో సంస్కరణలు తేవాలనే ఉద్దేశంతో నాటి హైదరాబాద్ సంస్థానం ప్రధాని సర్ అలీమం ఏర్పాటు చేసిన కమిటీ?**
1) రాయ్ మహమ్మద్ ఖాన్ కమిటీ
2) రాయ్ బాల్‌ముకుంద్ కమిటీ
3) రాయ్ బాల్‌సంత్ కమిటీ
4) రాయ్ బాల్‌మోహన్ కమిటీ



**8. స్టేట్‌మెంట్స్.**
ఎ. స్వామి దయానంద సరస్వతి నాయకత్వంలో ఏర్పడిన ఆర్యసమాజ్ 'హిందూ' మతంలో ఉన్న దురాచారాలు, మూఢనమ్మకాలను నిర్మూలించి ఇతర మతాలు హిందూ మతంపై కొనసాగించే దుష్ప్రచారాన్ని, మత మార్పిడులను ఎదుర్కోవడానికి కృషి చేసింది
బి. బహదూర్ యార్‌జంగ్ నాయకత్వంలో ఏర్పడిన ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థ అసఫ్‌జాహీ వంశం వారు ముస్లిం పాలనకు చిహ్నాలని, అసఫ్‌జాహీ వంశాన్ని కాపాడటం ప్రతి ముస్లిం ధర్మమని, ప్రతి ముస్లిం స్వయంగా రాజు అనే 'అనల్‌మాలిక్' నినాదాన్ని ప్రచారం చేసింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

**9. జతపర్చండి.**

| అంశం | సంవత్సరం |
|---|---|
| ఎ. ప్రథమ నిజామాంధ్ర మహాసభ | 1. 1937 |
| బి. ద్వితీయ నిజామాంధ్ర మహాసభ | 2. 1947 |
| సి. తృతీయ నిజామాంధ్ర మహాసభ | 3. 1934 |
| డి. ఆరో నిజామాంధ్ర మహాసభ | 4. 1931 |
| ఇ. పద్నాలుగో నిజామాంధ్ర మహాసభ | 5. 1936 |
| | 6. 1930 |

**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ-1, బి-2, సి-3, డి-5, ఇ-6
2) ఎ-6, బి-4, సి-3, డి-1, ఇ-2
3) ఎ-5, బి-6, సి-4, డి-3, ఇ-1
4) ఎ-6, బి-4, సి-5, డి-1, ఇ-2

**10. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఏ సంవత్సరంలో వందేమాతరం ఉద్యమాన్ని కొనసాగించారు?**
1) 1935 2) 1936
3) 1937 4) 1938

**11. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌పై ఉన్న నిషేధాన్ని నిజాం ప్రభుత్వం ఎప్పుడు తొలగించింది?**
1) 1945, జూలై 3 2) 1946, జూలై 13
3) 1946, జూలై 3 4) 1947, జూలై 3

**12. స్టేట్‌మెంట్స్**
ఎ. ముల్కీ ఉద్యమం విజయం సాధించడంతో హైదరాబాద్ ఫర్ హైదరాబాదీస్ అనే నినాదంతో ఎవరి అధ్యక్షతన జమీయత్-రిఫాయం-ఇ-నిజాం/ ది నిజాం సబ్జెక్ట్ లీగ్/ ముల్కీ లీగ్/ నిజాం ప్రజల సంఘం అనే పేరుతో గల సంస్థ 1935లో ఏర్పడింది
బి. ముల్కీ లీగ్ అధ్యక్షుడు మాడపాటి హనుమంతరావు, ఉపాధ్యక్షుడు బూర్గుల రామకృష్ణారావు, కార్యదర్శి నవాబ్ సర్ నిజామత్ జంగ్
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

**13. నిజాం సబ్జెక్ట్ లీగ్ 1939లో రద్దు కావడానికి ప్రధాన కారణం?**
1) పౌరసత్వ హక్కుల డిమాండ్
2) బాధ్యతాయుత ప్రభుత్వ డిమాండ్
3) స్థానిక భాష పరిరక్షణ డిమాండ్
4) ముల్కీల రక్షణ డిమాండ్

**14. సంస్థానాలు బ్రిటిష్ ప్రభుత్వంతో రక్షణ, చారిత్రక ఒప్పందాలు చేసుకోవడం ద్వారా సంస్థానాల్లో బాధ్యతాయుత ప్రభుత్వాలను ఏర్పరిచే సందర్భం ఉండదని నిజాం ప్రభుత్వం ఎప్పుడు ఫర్మానా జారీ చేసింది?**
1) 1944, జూలై 26
2) 1945, జూలై 25
3) 1945, ఆగస్టు 25
4) 1947, ఆగస్టు 15

**15. యథాతథ ఒప్పందం కాలపరిధి?**
1) 1947, అక్టోబర్ 18 నుంచి 1948, అక్టోబర్ 18
2) 1947, నవంబర్ 29 నుంచి 1948, డిసెంబర్ 29
3) 1947, డిసెంబర్ 29 నుంచి 1948, డిసెంబర్ 29
4) 1948, జనవరి 29 నుంచి 1949, జనవరి 29

**16. హైదరాబాద్ సంస్థానం ఎప్పటిలోగా భారత యూనియన్‌లో చేరాలని స్టేట్ కాంగ్రెస్ నినాదాన్ని ఇచ్చి జాయిన్ ఇండియన్ యూనియన్ ఉద్యమాన్ని ప్రారంభించింది?**
1) 1947, ఆగస్టు 7
2) 1947, ఆగస్టు 15
3) 1947, నవంబర్ 1
4) 1947, అక్టోబర్ 15

**17. 1927లో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పార్టీ మొదట ఏ లక్ష్యం కోసం ఏర్పడింది?**
1) రాజకీయేతర ముస్లిం సాంస్కృతిక సంస్థ
2) రాజకీయ ఇస్లాం మతతత్వ సంస్థ
3) ఇస్లాం పునరుద్ధరణ స్వచ్ఛంద సంస్థ
4) ఇస్లాం మత పరిరక్షణ, మత మార్పిడి సంస్థ

**18. యథాతథ ఒప్పందంలోని అంశాలను అమలు జరిగేటట్లు చూసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నియమించిన ఏజెంట్ జనరల్?**
1) సర్దార్ వల్లభాయ్ పటేల్
2) సీఆర్ దాస్ 3) కేఎం మున్షీ
4) ఎంకే మీనన్

**19. రజాకార్ల అరాచకాలను ఇమ్రోజ్ పత్రికలో వివరించినందుకు 1948, ఆగస్టు 21న ఖాసిం రజ్వీ అనుచరుల చేతిలో హత్యకు గురైన ప్రముఖ జర్నలిస్ట్?**
1) అబ్దుల్ రహీం 2) షోయబుల్లాఖాన్
3) మహబూబ్ మస్తాన్ వలీ
4) సుల్తాన్ అహ్మద్

**20. హైదరాబాద్ సంస్థానానికి సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో భారత ప్రభుత్వానికి హైదరాబాద్ సంస్థానానికి మధ్య గల వివాదాన్ని పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం వహించేందుకు ముందుకువచ్చిన దేశం?**
1) ఇరాన్ 2) ఇరాక్
3) సిరియా 4) జోర్డాన్

**21. హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర దేశంలో కొనసాగే విషయాన్ని ఐక్యరాజ్యసమితిలో ఫిర్యాదు చేసిన నిజాం ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో వాదనలు వినిపించడానికి నియమించుకున్న సలహాదారు?**
1) సర్ హెన్రీ మాంక్టన్
2) సర్ వాల్టన్ మాంక్టన్
3) సర్ డేవిడ్ మాడ్రిడ్
4) సర్ రొనాల్డ్ హెర్రిసన్

**22. స్టేట్‌మెంట్స్.**
ఎ. హైదరాబాద్ సంస్థానంలో శాంతిభద్రతల రక్షణ లక్ష్యంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలోను 1948, సెప్టెంబర్ 13న ప్రారంభించి సెప్టెంబర్ 17న ముగించింది
బి. 1948, సెప్టెంబర్ 18న అసఫియా పతాకాన్ని అవనతం చేసి తమ లొంగుబాటును ఈఎల్ ఎడ్రూస్ అంగీకరించడంతో జయంత్‌నాథ్ చౌదరి నాయకత్వంలోని భారత సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని హస్తగతం చేసుకోవడం జరిగింది
సి. భారత రాజ్యాంగమే హైదరాబాద్ రాజ్యాంగంగా పరిగణించబడుతుందని నిజాం 1949, నవంబర్‌లో ఒక ఫర్మానా జారీ చేయడంతో హైదరాబాద్ సంస్థానం సంపూర్ణంగా భారత యూనియన్‌లో విలీనం జరిగినట్లు నిర్ధారణ అయ్యింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి తప్పు, సి సరైనది
4) ఎ, బి, సి సరైనవి

**23. హైదరాబాద్ రాష్ట్ర పాలకుడిగా జేఎన్ చౌదరి కొనసాగిన కాలం?**
1) 1948, సెప్టెంబర్ 24 నుంచి 1949, నవంబర్ 30
2) 1948, సెప్టెంబర్ 18 నుంచి 1949, డిసెంబర్ 1
3) 1948, సెప్టెంబర్ 18 నుంచి 1949, డిసెంబర్ 31
4) 1948, సెప్టెంబర్ 17 నుంచి 1949, సెప్టెంబర్ 18

**24. కేంద్ర ప్రభుత్వం 1949లో సుందర్‌లాల్ కమిటీ ఏర్పాటుకు సంబంధించిన నేపథ్యం?**
1) హైదరాబాద్‌లో ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో సైనిక పాలనను రద్దు చేసి పౌర పాలనను ఏర్పాటు చేయాలని ఆందోళనలు
2) హైదరాబాద్‌లో మతపరమైన ఘర్షణలు పెరిగి, తిరిగి నిజాం సంస్థానం పునరుద్ధరించే ప్రమాదం ఉండటం
3) హైదరాబాద్‌లో జరుగుతున్న హత్యలను, అరాచకాలను, అల్లర్లను నియంత్రించి సైనిక ప్రభుత్వ పాలనను మార్చాలని నివేదికలు కేంద్ర ప్రభుత్వానికి చేరడం
4) హైదరాబాద్‌లో హిందూ మతంపై ఆంక్షలు విధించడం

**25. స్టేట్‌మెంట్స్**
ఎ. బెంగాల్‌కు చెందిన జేఎన్ చౌదరి సైనిక పాలన కాలంలో ఆంగ్ల భాష తెలిసిన ఉమ్మడి మద్రాస్, కేరళకు చెందిన వారికి పరిపాలనలో ఎక్కువ ఉద్యోగాలు కల్పించడంతో స్థానికంగా ఉన్న ముల్కీలకు ఉద్యోగాలు లభించలేదు
బి. జేఎన్ చౌదరి కాలంలో ముస్లింలకు ఉద్యోగాలు లభించలేదు. ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్లలో అవకతవకలు ఎక్కువగా జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు అందాయి
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**26. ఒక వ్యక్తి ముల్కీగా జన్మతః స్థానికుడై ఉండాల్సిన అవసరం లేదని ఎంకే వెల్లోడి ప్రభుత్వం రూపొందించిన అంశం?**
1) 1949 ముల్కీ గెజిట్
2) 1949 ముల్కీ రెగ్యులేషన్
3) 1950 ముల్కీ గెజిట్
4) 1950 ముల్కీ రెగ్యులేషన్

**27. ఎంకే వెల్లోడి పౌర ప్రభుత్వంలో బూర్గుల రామకృష్ణారావు నిర్వహించిన మంత్రిత్వ శాఖ?**
1) హోం, ఉపాధి కల్పన
2) రెవెన్యూ, విద్యాశాఖ
3) కార్మిక, ఉపాధి కల్పన
4) విద్య, ఆరోగ్య శాఖ

**28. జతపర్చండి.**

| అంశం | సంవత్సరం |
|---|---|
| ఎ. కామ్రేడ్స్ అసోసియేషన్ | 1. 1944 |
| బి. నిజామాంధ్ర భువనగిరి సభ | 2. 1938 |
| సి. రైతాంగ సాయుధ పోరాటం-పాలకుర్తి సంఘటన | 3. 1939 |
| డి. మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు బహదూర్ యార్ జంగ్ | 4. 1945 |

1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-2, బి-4, సి-3, డి-1
4) ఎ-3, బి-1, సి-4, డి-2

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-3, | 3-3, | 4-1, |
| 5-4, | 6-3, | 7-2, | 8-4, |
| 9-2, | 10-4, | 11-3, | 12-1, |
| 13-2, | 14-1, | 15-2, | 16-1, |
| 17-1, | 18-3, | 19-2, | 20-3, |
| 21-2, | 22-4, | 23-3, | 24-3, |
| 25-3, | 26-2, | 27-2, | 28-4, |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

